# నెల్లూరు ముచ్చట్లు

ఆరవ పేజీ తరువాయి

సంబంధిత కొప్పులున్న(?); ఇంజనీరింగ్ శాఖలో సిబ్బందిని తన వెంట బెట్టుకొని వెళ్తున్నారు.

వారం నుంచి జరుగు తున్నది కార్యక్రమం. మొదట్లో ఒకటి రెండు బాబులు మాత్రమే వుండటంతో సులభంగా వుండింది. తమ బాబులకు చైర్మన్ స్పందిస్తున్నారని తెలియడంతో ఇప్పుడు గుప్పు తెప్పలుగా వచ్చి పడుతున్నాయవి. టౌన్‌లో సమస్యలకు కొదువ లేదు కదా? అప్పటికీ 'చూసి, అన్నీ దగ్గరకూ వెళ్లడం అసాధ్యమయ్యేంతటంతో రోజుకు ఐదు బాబుల్లోని ఫిర్యాదులను పరిశీలించే నియమం పెట్టుకున్నారట. తక్కిన వాటిని సంబంధిత సిబ్బందికి ఎండార్స్ చేస్తున్నారు.

మునిసిపల్ ఛైర్మన్ పౌర సమస్యల పట్ల ఈ మాత్రం శ్రద్ధ చూపితే, అధికారులూ పరుగులు పెట్టి పనిచేయరా? అయితే ఇది ఆరంభశూరత్వం కాకూడదు.

## జంట మంత్రులు

మంత్రులిద్దరూ నెల్లూరులోనే వున్నారు. రమేష్‌రెడ్డి కార్యక్రమాలన్నీ నెల్లూరులోనే; ఇతరత్రా ఎక్కడికీ వెళ్ళడం లేదు. బల్లి దుర్గాప్రసాద్ 2వ తేది పినాకినిలో నెల్లూరు వచ్చారు. కావలిలో ఒక ఫైర్మ్యాలు(?) భవన ప్రారంభం వుండింది; కానీ కాంగ్రెస్ నాయకులు కోర్టు స్టే అడ్డంకి కల్పించడంతో ఈ నాలుగు రోజులు విశ్రాంతి తీసుకొని ఈ రోజు (5 తేది) మద్రాసు వెళ్లారు.

## ఎపిపిగా సైదా తొలగింపు

నెల్లూరు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ ఎస్‌ఎం సైదాను హఠాత్తుగా పదవి నుంచి తొలగించింది ప్రభుత్వం; కారణం తెలియదు.

1 తేది ఉదయం ఒక కేసు విషయమై కోర్టులో విచారణ జరిగే సమయంలో తొలగింపు ఉత్తర్వులు అందాయట. అంత హఠాత్తుగా పదవి నుంచి తప్పించడానికి ఏదో బలీయమైన కారణం వుండాలి. అది ఏమిటో తెలియదు.

తాత్కాలికంగా - సైదా స్థానంలో సబ్ కోర్టు పిపి శ్రీ జి. రవీంద్ర రెడ్డిని ఇన్‌చార్జిగా నియమించారు.

## రంగనాథస్వామి భూమి– మళ్లీ దురాక్రమణ!

నవాబుపేటలోని రంగనాథ భూములపై మళ్లీ భూబకాసురుల విషపు చూపులు ప్రసరించాయి. నజీర్ తోటగా పిలువబడే ఈ పిదెకరాల(?) భూమి చాలా విలువైనది. రెండు కోట్లకు మించి విలువ చేస్తుంది. దాన్ని వేలం వేయాలని దేవస్థానం నిర్ణయించింది కూడా. అనుమతులు రావడం ఆలస్యం కావడంతో పెండింగ్‌లో వుంది వేలం కార్యక్రమం.

ఈలోగా దీన్ని ఆక్రమించి, అమ్మేయడానికి స్టోన్‌హౌస్‌పేట తెలుగు నేతలు(?) కొందరు ప్రయత్నించారు. రెండు నెలల క్రితం గుడిశలు వేయడానికి జాటాకు(?) కూడా తెచ్చారు. అయితే ఆ భూబకాసురులను పోలీసులు తరిమి కొట్టారు. వారందరూ మంత్రి శ్రీ టి. రమేష్ రెడ్డి అనుచరులు. అయితే ఈ విషయంలో తన పేరు చెడటం ఇషం లేదని చెప్పడంతో పోలీసు కఠినంగా వ్యవహరించ గల్గింది. ఇప్పుడు మళ్లీ అదే ముఠా అదే ప్రయత్నం ప్రారంభించింది. కొత్త ధర్మకర్తల మండలి ఏర్పడటంతో వారి సహకారం తీసుకొని మరీ ఆక్రమణకు పూనుకున్నట్లున్నారు. మంత్రి రమేష్ రెడ్డి ఇప్పుడు కూడా వారిపై కఠిన చర్య తీసుకోమని ఆదేశించారు. పోలీసు ఎట్లా వ్యవహరించ బోతున్నది వేచి చూడాలి.

దేముడి సొత్తును అరగించాలనే దుర్బుద్ధి వీరికెందుకు కల్గుతున్నదో అర్థం కాదు. స్వర్గీయ గానిశెట్టి(?) ఆదిశేషయ్య శెట్టి దత్త పుత్రుడు దీనికి సూత్రధారి అని చెప్తున్నారు. ధర్మకార్యాలకు తన యావదాస్తిని దానం చేయడానికి వెనుకాడని ధన్యజీవి స్వర్గీయ ఆదిశేషయ్య శెట్టి; ఆయన పేరును పుత్రరత్నం ఇటా భ్రష్టు పట్టిస్తున్నారు.

ఈసారి భూముదాక్రమణ యత్నంలో సిటి పైనాన్స్ అధినేతకి(?) గూడ ప్రమేయం కూడా వుందని వినికిడి. రాజకీయ బలంతో బ్రంగురోడ్డులో(?) చట్టానికి వ్యతిరేకంగా భారీ భవనం కట్టిన అనుభవాన్ని ఇక్కడా ప్రయోగించాలని తలపెట్టి నట్లున్నారు.

ఇటువంటి అపర(?) భూతులను కఠినంగా అణచి వేయడం జరిగితే తప్ప ఈ దురాక్రమణలు ఆగవు. రంగనాథస్వామి వీరిని చూస్తూ ఎట్లా వూరకుంటున్నాడండీ బాబూ!

## కనుపర్తిపాడు దారుణ హత్య

కనుపర్తిపాడు రాజకీయాలు మరొకసారి రక్తసిక్త మయ్యాయి. సి.పి.ఎం(?) వెంకట రమణయ్య అనే ... నెరస్తుర్ని(?) 1 తేది నెల్లూరు శివార్లలోని బైపాస్ రోడ్డు దగ్గర నలుగురు వ్యక్తులు దారుణంగా నరికి చంపారు. రమణయ్య ఇదివరకు మార్క్సిస్టు పార్టీ సభ్యుడు. ఆ పార్టీలో వున్నప్పుడే ఒక హత్య కేసులో ముద్దాయి ... అతడు ... గ్రామ రాజకీయాలలో విభేదాలు ... నుంచి విడిపోయి ... సంవత్సరంలో చేరాడు.

ఆ పాత కక్షలే వుంది. ఎవరో ... నెల్లూరుకు వస్తుండగా వెంకట రమణయ్యను సినిమా ఫక్కీలో నరికి చంపారు.

## కొత్త ఎస్.ఇ.గా రాధాకృష్ణారెడ్డి

నెల్లూరు విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్‌గా శ్రీ టి. రాధాకృష్ణా రెడ్డి నియమితులైనారు. ఇక్కడ ఎస్.ఇ.గా వుండిన శ్రీ వెంకట రామిరెడ్డి మొన్న 30 తేది రిటైర్ అయినారు. రాధయ్య కడప నుంచి నెల్లూరు వచ్చారు.

రాధాకృష్ణారెడ్డి గారి గురించి చెప్పడం - అమ్మ పుట్టింటి ఘనతను మేనమామ దగ్గర చెప్పినట్లు! రాధయ్యకు మా స్వాగతం.

## విద్యుత్ కోత


రోజుకి నాలుగు గంటల కరెంట్ కోత మళ్లీ అమలులోకి వచ్చింది. ఉదయం 7 నుంచి 9 గంటల వరకు; సాయంత్రం 5 నుంచి 7 గంటల వరకు కరెంట్ వుండదు.

ఎప్పుడు వదుల్తుందో ఈ కరెంట్ శాపం!

## నెల్లూరు బజారు

| | |
|---|---|
| మొలగొలుకులు | |
| 9672 | 4500/- |
| 9674 | 4800/- |
| 5656 | 4000/- |
| మొలగొలుకు బియ్యం | |
| బస్తా (70 కి.గ్రా) | 700/- |
| బంగారు సవర (8 గ్రా) | 3880/- |
| వెండి 10 గ్రా | 74/- |


నిప్పో స్పెషల్




నిప్పో స్పెషల్ ఎప్పుడూ సరికొత్తగా 'టాప్‌సీల్'తో నాణ్యతకి సంబంధించిన I.S.I చిహ్నంతో వస్తుంది. టాప్‌సీల్ వున్న మొట్టమొదటి పేపర్ క్లాట్ బ్యాటరీ నిప్పో స్పెషల్. ప్రపంచ ప్రసిద్ధి చెందిన మట్సుషిట ఎలక్ట్రిక్ -జపాన్‌వారి (నేషనల్ పానసోనిక్ టెక్నిక్స్ ప్రొడక్ట్స్ తయారీదారులు) సాంకేతిక విధానంతో తయారు చేయబడి, అత్యుత్తమంగా పనిచేస్తుంది. దీర్ఘకాలం మన్నుతుంది.

నిప్పో

ప్రపంచ ప్రసిద్ధి చెందిన జపాన్‌లోని మట్సుషిటా ఎలక్ట్రిక్‌వారి సాంకేతిక విధానంతో తయారుచేయబడింది.

## బలాది లేహ్యం

జనార్దన ఆయుర్వేద ఫార్మసీ
4/607, ఉస్మాన్‌సాహెబ్‌పేట
నెల్లూరు - 524 002.


## చంద్రబాబు

1 వ పేజీ తరువాయి

ముఖ్యంగా విద్యార్థులు, మధ్య తరగతి వర్గాల వారు దీని నుంచి పూర్తిగా బయట పడ్డారు. పోలీసు భయమో, స్మగ్లర్ల విరుణామో తెలియదుగానీ, అంతంత ధరలు పెట్టలేకనే పల్లెటూళ్ల నుంచి బొగలకు వచ్చే రైతు యువకులను త్రాగుడుకు దూరం చేసింది. అవన్నీ కన్పడని మార్పులు. స్మగ్లింగ్ సారాయి ఎంత ప్రవహించినా నగానికి నగం మందికి పైగా ఆ మహమ్మారి నుంచి బయట పడిన భారీ కావడం గమనార్హం. అప్పుడు బ్రాందీ షాపులు తిరిగి తెరిస్తే ఈ వర్గాల వారు మరొకసారి ఆ వ్యసనకూపంలోకి నెట్టివేయబడతారు. ఈ పరిణామం ఆయా కుటుంబాలలో ప్రభుత్వం పట్ల ఎంతటి అసంతృప్తిని రగులుస్తుందో చెప్పలేము. పైకి కన్పడని నిప్పు వలె రాజుకొని, రాజుకొని అది చంద్రబాబు అధికార పీఠాన్ని దహించి వేస్తుంది. ఈ వాస్తవం గమనించ కుండా కొరివితో తలగోక్కొవ దానికి కుతూహల పడుతున్నారాయన. ఆయన చేత ఆ తప్పు చేయించాలన్నది కాంగ్రెస్ నేతల అభిలాష. ఈనాడు రామోజీరావు సైతం అటువంటి అవకాశం కోసం ఎదురు చూస్తున్నారు.


India's widest and largest selling frost-free range.
You're sure to find one designed just for you.




**BPL FROST-FREE**
Authorised Sales & Service Main Dealer
# BABU ELECTRONICS
Trunk Road, Nellore 524 001, Ph: 24212


## ఆల్‌మట్టి

1వ పేజీ తరువాయి

ప్రదర్శనలకు, సమావేశాలకు మాత్రం పరిమితమై వుండి సమస్య ఇప్పుడు. త్వరలో దీన్ని రాష్ట్ర వ్యా ఆందోళన కార్యక్రమంగా రూపొందించాలని శ్రీ పి. జనార్దన రెడ్డి ప్రయత్నం.

రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల నేతలూ, అన్ని వర్గాల రైతులూ సమైక్యమై ఉద్యమించ వలసిన సమస్య ఇది. కేంద్రంలోని దేవగౌడతో మొగమాటానికి లోబడి చంద్రబాబు ఆంధ్ర రైతాంగానికి తీరని అన్యాయం చేయ బోతున్నారు. కావేరి విషయంలో తమిళనాడు రైతులు ఉద్యమించిన తీరులో అలజడి లేపితే తప్ప ఈ సమస్య పరిష్కారం కాదు.

* * *

## కావలి

5 పేజీ తరువాయి

స్మగ్లర్లు బాహాటంగా చెలరేగి తమపని తాము చేసుకు పోతున్నారు. గత వారం కలువాయి మండలం పుయ్యాలపల్లి గ్రామంలో సర్వారి వద్ద గ్రామస్తులు ఒక చందనం లారీని స్వయంగా పట్టుకొని కలువాయి డి.ఆర్.ఒ.కు అప్ప చెప్పారు. కాని ఈ అధికారి స్మగ్లర్ల వద్ద మామూళ్లు పుచ్చుకొని లారీని వదిలివేయడం పట్ల గ్రామస్తులు తీవ్ర నిరసనను తెలియజేసారు. రాపూరు రేంజ్ ఆఫీసర్ కూడా ఇదేరీతిన కొనసాగుతూ, రాజకీయ నాయకుల అండతో మరింత జబర్దస్తీ ప్రదర్శిస్తున్నారని, వినికిడి. రాపూరు రేంజ్‌లోని అటవీ శాఖాధికారులు ఇదేరీతిన వ్యవహరిస్తూ పోతే చుట్టు ప్రక్కల అడవుల్లో ఎర్రచందనం మొక్క భూతద్దం వేసి వెతికినా కాన్పించని పరిస్థితి రావచ్చు. కంచే చేను మేస్తుంటె ఎవరికి చెప్పుకోవాలి?

## రోడ్లలో ఇళ్లు

5వ పేజీ తరువాయి

అక్రమ సిఫార్సుదారులను ఏ విధంగానూ అడ్డుకోవడం లేదు. ఏళ్ల తరబడి బదలీలకు నోచుకొని ఆర్డీవో, ఎమ్మార్వో, మునిసిపల్ ఆఫీసుల్లోని సిబ్బంది వల్ల ఈ అక్రమణల కార్యానికి అంతు లేకుండా పోతున్నది. జిల్లా కలెక్టర్ అక్రమణలపై ప్రత్యేక దృష్టి నిలిపి, విచారణ జరిపించాల్సిన అవసరం ఎంతైనా వుంది.

## డొక్కా వ్యాసు

5వ పేజీ తరువాయి

వెల్లియం, నరసింహాచారి, బాల్యాల లఘు ప్రసంగాల తర్వాత సాంస్కృతిక పోటీల్లో విజేతలకు రాఘవ రెడ్డి జ్ఞాపికలు పంచి పెట్టారు. బ్యాంకు ఉద్యోగుల యూనియన్ కార్యదర్శి ఎం.వి. రమణయ్య ఎన్. సుబ్రహ్మణ్యం వివరణ వందన సమర్పణ చేసారు.

## పంచాంగం

జూలై తిథులు

అధికాషాఢ బహుళ

| | | | |
|---|---|---|---|
| తే 6 | శని షష్ఠి | రా.గ. | 8.02 వ |
| తే 7 | ఆది సప్తమి | రా.గ. | 6.21 వ |
| తే 8 | సోమ అష్టమి | సా.గ. | 4.58 వ |
| తే 9 | మంగళ నవమి | సా.గ. | 4.04వ |
| తే 10 | బుధ దశమి | సా.గ. | 3.35 వ |
| తే 11 | గురు ఏకాదశి | సా.గ. | 3.37 వ |
| తే 12 | శుక్ర ద్వాదశి | సా.గ. | 4.08 వ |

స్వయంపాకుల శ్రీనివాసులు, ఎం.ఎ.


# Sri Venugopalaswamy Degree College
MULAPET, NELLORE

HEARTY CONGRATS
TO
THE
TOP-RANKERS
OF
S.V. UNIVERSITY'96

HALF OF THE RANKERS, OF COURSE, BELONG TO OUR COLLEGE !

WE FEEL PROUD OF OUR DISTINGINSHED STUDENTS AND STAFF


B.V. Hemalatha
I RANK


B.B.V. Nagalakshmi
II RANK


P. Bharathi
III Rank


Y. Madhava Rao
V Rank


G. Katyayani
VI Rank


M. Suresh Kumar
VIII Rank

ANAM VIVEKANANDA REDDY
SECRETARY & CORRESPONDENT,
SRI VENUGOPALA SWAMY DEGREE COLLEGE, NELLORE


Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press, Offset Printing at Nayagara Paper Products (India) Limited, Nellore